అంతర్యాం

అలపాటి అరుంధతీరావు

వంట యింటికి యింటి యిల్లాలికి ఉన్న సంబంధాన్ని తాత్కాలికంగా తెగ తెంపులు చేసుకొన్నట్లుగా చేతులు దులుపుకొని, ఆ ఉదయాన మిగిలింది సగిలింది పని మనిషికి ఉదారంగా దానం చేసి, ఆ సాయంకాలానికి ఆ మహాతల్లి వస్తుందో? రాదో? అన్న సందేహాన్ని చిరునవ్వు వీడ్కోలుగా రూపొందించి, ఆమెను సాగనంపి తలుపు లేసుకొనివచ్చి వరండాలో వాలు కుర్చీలో వాలబడితే, ఈ కార్మికురాలి మీద దయ దలచినట్లుగా ఆకాశవాణి కార్మికుల కార్యక్రమాన్ని వినిపిస్తూ ఉంటుంది. ఆకాశవాణికి చెవుల్ని, ఇంటి వాకిలికి చూపుల్ని అప్పగించి ఎదురు చూస్తూ కూర్చుంటే - ఆయన కోర్టు నుండి వస్తారు. వచ్చేదేమో కార్లోనే వస్తారు. సరాసరి యింటకే వస్తారు. ఇంట్లో ఉంటున్నా ఆయన లోకంలో ఆయన ఉంటారు. ఆ ఉదయాన ఓడిపోయిన కేసును గురించో లేకుంటే ఆ మధ్యాహ్నం వాదించవలసిన కేసును గురించో జుట్టు పీక్కొంటూ ఉంటారు. వస్తున్న నవ్వును బిగపట్టుకుని వద్దిస్తే కోడి కెలుకులు కెలుకుతారు. కాసేపు నడుం వాలిస్తే వాలుస్తారు. లేకుంటే వచ్చినదారి పట్టుతారు. మొదట మొదట చాలా చిరాకేసేది. ఎందుకీ తపనా? ఎందుకీ సంపాదనా? అని నాలో నేను చాలాసార్లు తర్కించుకునేదానిని కానీ రాను రాను అలవాటైపోయింది! అంటే- జీవితంతో అలా రాజీ పడిపోయానన్న మాట!

నేను జీవితంలో రాజీ పడినదానికి, ఆ రాజీని ఆయన గౌరవించినదానికి నిదర్శనాలు- ఇద్దరు కొడుకలు. ఒక్క కూతరు!

ముగ్గురు పిల్లలు బడికి వెళ్ళుతున్నారు!

అద జన్మ ఒక్క దశ వరకు తన్ను గురించి చాలా తీవ్రంగా ఆలోచిస్తుంది. ఈ లోకంలో వున్న సౌఖ్యమంతా తనకే హక్కు భుక్తం భర్త ద్వారా జరగాలని ఆరాటపడుతుంది. ఆ ఆరాటానికి ప్రతిగా ప్రతి రూపాల్ని చూసినప్పుడు తల్లిగా వాళ్ళ బాగోగులే తనవిగా తృప్తి పడుతుంది! లేకుంటే సమస్యల వలయాలైన ఈ సంసారాల్ని ఈదటం చేతనయ్యే పని కాదేమో?-

రోజూ వరండాలో వాలు కుర్చీలో కూర్చుని రేడియో వింటూ, తన లోకమే తనదిగా భావించే భర్తను, ఎంతో భవిష్యత్తును ముందుంచుకున్న పిల్లల్ని గురించి ఆలోచిస్తుంటే పొద్దు కుంకుతుంది. కుంకిన పొద్దు మళ్ళీ మొలుస్తుంది. కాల గమనంలో ఒక్క రోజు జమ అవుతుంది!

'అద బతుకులన్నీ యింతే!' అని కొందరు, 'ఏమిటో ఈ గానుగెద్దు జీవితాల'ని కొందరు ...తూనే ఉంటారు. కాలం గడిచిపోతూనే ...టుంది!

ఆ రోజు దాదాపు యిదే స్థితిలో ఆలోచించుకుంటూ కారు శబ్దం కోసం ఎదురు చూస్తుంటే కాలింగ్‌బెల్ మోగింది. ఎవరా? అని ఆలోచిస్తూనే వెళ్ళి తలుపు తీశాను.

ఒక్క క్షణం నా కన్నుల్ని నేను నమ్మలేకపోయాను!

అవును మరి? ఎలా నమ్మాలి? మెడలో తాళి బొట్టు దారం పచ్చంగా ఉంచుకోలేని పరిస్థితి.. రెండు మూడ రోజులకు ఓసారి కానీ చీర మార్చలేని గతి... కానీ యిప్పుడేమో పనిగట్టుకొని అలంకరించినట్లుగా పట్టు చీరతో... వొంటి నిండుకూ నగలతో వయ్యారాల కుప్పలా సాక్షాత్కరించింది.

'కొంపదీసి ఏదైనా లాటరీ తగల్లేదు కదా?' అని ఆలోచిస్తూ ఆశ్చర్యంలో పడి, పడిన చోటు నుండి పైకి లేవలేక అలాగే చూస్తూ నిలుచుండిపోయాను.

"ఏంవిటే? అలా చూస్తున్నావ్! దిష్టి గిష్టి తగిలేను!" అని ముసి ముసిగా నవ్వింది వాహిని!

"ఏంవీ లేదు, ఏంవీ లేదు" అని ఆశ్చర్యంలో నుండి తేరుకొని, 'ఈ పట్టు చీరతో, నగలతో ఎంత నిండుగా ఉన్నావ్? వాహినీ!' అని మెచ్చుకోలుగా అన్నాను.

"ఈ చీర మా అక్కదే! నగలూ మా అక్కవే! మా అమ్మాయికి బంతి, అందర్నీ పిలుద్దామని బయల్దేరా!- రేపు పేరంటానికి, భోజనానికీ తప్పకుండా రావాలి సుమా!" అన్నది వాహిని.

వాహిని అక్కయ్య రజని, ఇంచు మించు అదే అలంకరణతో వాహిని పక్కని నిలబడి ఉంది. "ఈ చీరలు, నగలు మా అక్కవి!" అని చెల్లెలు చెబుతూంటే అక్క మొగంలో నవ్వులు అరవిరిసిన మల్లెలే అయ్యాయి.

"అది సరేనే! మా చెల్లెల అందాల్ని తాగుతూ అలాగే నిలుచుంటావా? లేక తాగడానికేనైనా కాసిని మంచినీళ్ళిప్పిస్తావా?" అని సుతారంగా దెప్పింది రజని.

"అయ్యో! నా మతి మండ! యింటికొచ్చిన అతిధుల్ని కనీసం కూర్చోమని కూడా చెప్పకుండా నిలబెట్టేశావ్!... ఇదో వస్తున్నా!"నంటూ మంచినీళ్ళు తేవడానికి గబగబా నడిచాను వాళ్ళని కూర్చోమని చెబుతూ!

నాకు తెలుసు వాళ్ళ నవ్వులు నా వీపును తొలుస్తున్నాయని! అయినా గమనించనట్లే ఫ్రిజ్ తీసి నీళ్ళు గ్లాసుల్లోకి వొంపి తెచ్చాను.

"పిల్లలేరి? బడికి వెళ్ళారా? ఏం చదువుతున్నారు?... అబ్బా! ఇంట్లో ఒంటరిగా బోర్ కొట్టడం లేదూ?" నీళ్ళందుకొంటూ వాహిని వస పిట్టలాగ వాగుతూ ఉంది.

"అబ్బా! ఎంత చల్లగా ఉన్నాయి నీళ్ళు. ప్రాణం లేచి వచ్చినట్లయింది." అని అంటూ రజని గడగడ నీళ్ళు తాగింది.

"ఇంకా పిలవాల్సిన వాళ్ళు చాలామంది ఉన్నారే!... వెళ్ళొస్తా! రేపు తప్పకుండా రావాలి

అంతర్యం

సుమా! రావడమే కాదు రోజంతా మా యింట్లోనే ఉండాలి. సరదాగా కబుర్లు చెప్పుకుందాం!" అంటూ వాహిని బయలు దేరింది. రజని వెంట నడిచింది!

ఒక కొమ్మను పూసిన రెండు పువ్వుల్లా... ఆ అక్కా చెల్లెళ్ళు ఇద్దరూ ఒకరి పక్కన ఒకరు నడుస్తుంటే చాలాసేపు... తలుపు గడి పెట్టడం కూడా మరచి అలానే చూస్తూ ఉండిపోయాను!

ఇంతకూ నా ఆశ్చర్యానికి కారణం?- ఆ అక్కా చెల్లెళ్ళ సంగమం!

* * * * * *

మా పిన్నివాళ్ళ యింటి కెదురుగా చాలా కాలంగా ఉంటున్నారు సూర్యంగారు. ఆయనకు ఇద్దరు కూతుళ్ళు. ఒక్క కొడుకు. ముగ్గురికి ఎలాగో తన తిప్పలు తానుపడి మూడు ముళ్ళు వేయించారు సూర్యంగారు. ఈ దేశంలో పెండ్లి అనేది తల్లిదండ్రులకు ఒక పెద్ద బాధ్యత. ఆ బాధ్యత తీరిపోయిందంటే నెత్తి బరువు నేల పడినంత రిలీఫ్!–

ఆ రిలీఫ్ దొరికిన సూర్యంగారు నిజంగా హాయిగా ఉండవలసిందే! కాని ముగ్గురికి మూడు ముళ్ళూ వేయించేసరికి అతడికి మూడో కాలు చేతి కొచ్చింది. ఆ ముసిలి దంపతులు పెద్ద అల్లుడు కట్నం కింద కొట్టేసిన సగం యిల్లుపోగా మిగతా సగంలో శేష జీవితాన్ని నెట్టేయడానికి నానా తిప్పలు పడుతున్నారు!

అసలు కథ వాళ్ళని గురించి కాదు కదా?- వాహిన్ని గురించి. వాహిని నా వయస్సుది. ఆ యింట్లో ఆఖరుది. ఇద్దరి పెండ్లిండ్లు చేసి తల బొప్పి గట్టేసరికి పరిస్థితిని తలరాత మీదికి నెట్టేసి సూర్యంగారు చేతులు ముడుచుకొని కూర్చోలేదు కానీ బావమరది చేతులు పట్టుకొన్నారు. "నువ్వు చిన్న జీతగాడే కావచ్చు. నీ మనస్సు మాత్రం వెన్న. బావమరిది అంటే బతకగోరేవాడు కదా?– నా బిడ్డ మెడలో తాళిగట్టి మా బతుకుల్నిలా కడతీర్చు బాబూ!" అని ప్రాధేయపడ్డాడు.

వాహిని అదృష్టం బాగుంది. కట్నాలు కానుకలు లేకుండానే ఆ అమ్మాయి కన్నె చెర తొలిగింది.

సూర్యం గారింట్లో మధ్య తరగతి మందహాసం ...దాలు పోయింది.

... తరువాత షరా మామూలే!– వాహిని కాపురానికి వెళ్ళింది. కాపురంలో దేనికైనా కొదవ ఉండవచ్చునేమో కాని సంతానానికి కొదవ ఉండడానికి వీల్లేదు కదా? వాహిని ఏటా బాలెంతరాలయింది. అబ్బాయి పుడతాడని ఎదురు చూస్తుండగానే నలుగు రమ్మాయిల తల్లి అయింది. చిన్న జీతం. పెద్ద సంసారం. తప్పులు పట్టడానికి అడ్డం వస్తున్న మేనరికం–/ వాహిని సంసారం కాలవాహినితో కలిసి నత్త నడక

లిటిల్ ఫ్లవర్ స్కూల్ & రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్

[ఇంగ్లీషు మీడియం]

ముదినేపల్లి_521325, గుడివాడ తాలూకా, కృష్ణా జిల్లా. ఫోన్: 278

తెలుగు మీడియంలో చదువుచున్న ఏ విద్యార్థులకైనను, బ్రిడ్జ్ కోర్సు ద్వారా (తెలుగు నుండి ఇంగ్లీషులోనికి వంతెన ద్వారా) పనికివచ్చే విధంగా వేసవి తరగతులు.

మీ బిడ్డ ఏ క్లాసు చదువుచున్నప్పటికీ, ఇంగ్లీషు మీడియంలోనికి మారుటకు ఏమంత కష్టమైన పని కాదు. తెలుగు మీడియంలోనే చదువుకోవాలని అనుకొన్నా ఇంగ్లీషు ఫీక్గా యుండి వృద్ధి చేసుకోవాలనే కుతూహలంగల విద్యార్థులందరికి కూడా ఇది చక్కని అవకాశము ఇందులో ఇంగ్లీషును అభివృద్ధి చేసుకోవా లనుకునే ఒకటవ తరగతి నుండి డిగ్రీవరకు గల విద్యార్థులు, స్త్రీలు, పురుషులు, వ్యాపారస్తులు కూడా చేరవచ్చును.

తరగతులు మే '3' వ తేదీ నుండి
జూన్ '2' వ తేదీ వరకు

★ బాలబాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ వసతులు గలవు ★

ఈ అవకాశమును వినియోగించుకొన దలచినవారు అప్లికేషన్ పూర్తిచేసి, ఫీజు చెల్లించి సీటు రిజర్వు చేసుకోవలయును.

అప్లికేషన్ - ప్రాస్పెక్టస్‌లకై స్వయముగాగాని లేదా రూ. 10/- లు మనియార్డరు ద్వారాగాని పొందగలరు.

ఇట్లు,
B.S.S.S. Prasada Rao, B.A.B.Ed.,
Principal.

• వచన మహాభారతం •

రచన: రెంటాల గోపాలకృష్ణ

(బహుభాషా పండితులు, ఆంధ్రప్రభ సహాయసంపాదకులు వందపుస్తకాలకు పైగా అనువదించినరచయిత)

1/8 డెమ్మీ, స్టిఫ్ బైండ్, నాలుగు రంగుల ముఖచిత్రాలతో
18 పర్వాలు-7 సంపుటాలలో

ఆది, సభాపర్వాలు	32-00
అరణ్యపర్వం	22-00
విరాట, ఉద్యోగ పర్వాలు	25-00
భీష్మ, ద్రోణ పర్వాలు	25-00
కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీపర్వాలు	22-00
శాంతి పర్వం	22-00
అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థాన, స్వర్గారోహణ పర్వాలు	22-00

జయంతి పబ్లికేషన్స్

కారల్‌మార్క్స్‌రోడ్డు, విజయవాడ-2



నడుస్తూ ఉంది!

"ఏవిఁటో నే! వద్దు వద్దంటూనే నలుగుర్ని కనుక్కొన్నాను. నన్నొకరి చేతుల్లో పెట్టడానికి నా తల్లి దండ్రులు పడిన తిప్పల్ని తలుచుకొంటే గుండె చెరువవుతుంది. ఈ పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందో? ఏమో?" అని కనిపించినపుడంతా వాపోతూ ఉండేది!

సూర్యంగారి పరిస్థితి బాగా విషమించింది. "నాకు తోడు నువ్వు. నీకు తోడు నేను!" అని ఆ ముసిలి దంపతులు ఎంతగా సరిపెట్టుకొన్నా కాలూ చెయ్యీ ఆడని వయస్సు కదా? ఒక తోడు అవసరమయింది.

గుంటూరులో వ్యాపారం చేసుకొంటున్న కొడుకు కడపటికి కరుణించినట్టుగా తల్లిదండ్రుల అవసరాన్ని గుర్తించాడు. వాళ్ళని తన దగ్గరికి రమ్మన్నాడు.

కొడుకు పిలుపును కాదనలేక పోయారు!

తమ జీవితాలకు ఒక తోడు తప్పనిసరి అని అనుకొన్నారు!

అసలు అక్కణ్ణుంచి మొదలయింది గాలీ వాన!

చినికి చినికి అది పెను తుఫానయింది!!–

మీరెటూ వెళ్ళి పోతున్నారు గదా? మేము యిల్లు కట్టుకొన్నపుడు మీ యింటి రిపేరుకని యిచ్చిన బాకీ ఎలాగూ తీర్చలేరు. సగం మాకివ్వగా మిగిలింది సగం. ఆ కొద్ది స్థలాన్ని బాకీ కింద జమకట్టి మాకు రిజిష్టర్ చేయించండి. ఇంట్లో యిల్లు కలిసి పోతుంది. మీ బాకీ తీరిపోతుంది. వడ్డీలేక పోయినా ఎలాగో సర్దుకొంటాము. తరువాత అన్నయ్యతో గొడవలొస్తే బాగుండదు!" అని వచ్చి కూర్చుంది పెద్ద కూతురు రజని

"నన్ను కన్నారు. కనిన నేరానికి ఎవరి చేతుల్లోనే పెట్టి కన్నెరికం తీరిందని పించారు. అంతేకాని పెట్టింది పోసిందేమీ లేదు. నేనుకాని మా వారుకాని ఏ రోజునా "యిది యివ్వండి" అని అడగలేదు. ఆయన మంచివారు కాబట్టి సరిపోయింది. ఇప్పుడైనా మించి పోయింది లేదు. అక్కయ్యకు సగం యిల్లు కట్నం కింద యిచ్చారుగా! నాకూ అలానే యిస్తే సరిపోతుంది. బాడుగ యిండ్లల్లో బాధలు మీకు తెలియనివా? ఇంటివాళ్ళ అబ్బాయి పెళ్ళట. ఇల్లు ఖాళీ చేయమంటున్నారు. చాలీ చాలని జీతంతో సంసారాన్ని నెట్టుకరాలేక నా చావు నేను చస్తున్నాను. దయచేసి ఈ యిల్లు నాకిస్తే కనీసం యింటి అద్దె అయినా తగ్గుతుంది బతుక్కొంత వెసులుబాటుగా ఉంటుంది!" అని వాహిని వాదన.

"మీరెలాగా నా దగ్గరికి వచ్చేస్తున్నారు కదా? ఆ స్థలాన్ని నాపేర రాయించండి. మెయిన్‌రోడ్ కాబట్టి ఒకషాపు కట్టి బాడుగకు వదిలేస్తే మంచి అద్దెవస్తుంది. ఆ అద్దెను మీ కోడలి కందచేస్తే ఆమె మిమ్మల్ని ఏ లోటూ రాకుండా చూసుకొంటుంది" అని కొడుకు సలహా!

సూర్యంగారు అయోమయంలో పడి అయ్యారు!

"ఛీ ఛీ! ఏ మనుష్యులు వీళ్ళు? ఏం మనస్తత్వాలు వాళ్ళవి? ఒక రక్తానికి పుట్టిన బిడ్డలేనా వాళ్ళు? వ్యాపారం కలిసొచ్చింది. బాగా సంపాదించాడు. మిద్దెలు మేడలు కట్టుకొన్నాడు. ఎల్లా పాపలతో హాయిగా ఉన్నాడు. వాడి ఆశకూ అంతులేదు. పాపం! చిన్నది. చాలీ చాలని బతుకుతో సతమతమవుతూంది. తోబుట్టువే కదా? దానికే యిచ్చేయ్ నాన్నా!' అనలేదు. అన్ని విధాల హాయిగా ఉన్నా. నాకేమి లోటులేదు కదా! తండ్రి బిడ్డల మధ్య బాకీలా? పోతే పోయింది. చెల్లెకిచ్చేయ్ అన్నలాన్ని!' అని అక్క అనడంలేదు!– వీళ్ళకన్నా పశువులు నయం!" అని తనలో తాను మధనపడ్డాడే కాని మాట అనలేక పోయాడు!

ఎవరి మాటను కాదన లేదు. ఔనన లేదు. సర్దుబాటు చేసి చెప్పే సామర్థ్యమా? అసలు లేదు. 'చిన్నదాని అదృష్టం అంతే!' అని తలపట్టుకొన్నాడు సూర్యంగారు.

"ఈ పూటో రేపో పడిపోతుందా కొంప. దానిమీద నీ కెంత ప్రేముందో?.... అసలు సంగతి తేల్చందే ...నికి విలువ లేదంటూ ఉంది నీ కోడలు!" అని కొడుకు జాగ్రత్తగా తప్పును కోడలి మీదికి నెట్టేశాడు.

"అడకూతురు సొమ్ము తిన్న వాళ్ళు అధోగతి పాలై పోతారు. పోతే పోంది ఈ రోజుతో మీరు నాకు అమ్మానాన్న కాదు. నేను మీకు కూతుర్నికాదు." అని పుల్ల విరిచినట్టు ఖచ్చితంగా పలికింది పెద్ద కూతురు.

గుంటూరులో మిద్దెల మేడల్లో కొడుకు కోరిన జీవితాన్ని అనుభవిస్తున్నాడు. రజని జీవితం మామూలుగానే సాగిపోతూంది. ఎటొచ్చీ వాహిని జీవితమే! వాహిని కొమరితలా పరిణమించింది.

స్వార్థం ముందు సంబంధ బాంధవ్యాలు తలవంచుకొన్నాయి!

హెచ్. ఎం. టి.
ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్
వెల : 25 రూపాయలు మాత్రమే.
21 జ్యూయల్స్, హెచ్. ఎం. టి. ఆటోమాటిక్ రిస్ట్‌వాచి చెయిన్ సిస్టమ్ కలిగినది. ఏడేళ్ళ గ్యారంటీ. కేవలం 25రూపాయలు మాత్రమే. పోస్టేజీ ప్యాకింగ్ ఛార్జీలు అదనంగా పది రూపాయలు.
KALYAN TRADING CO., (2)
P. O. Lalbigha (Gaya)

గ్యాస్‌ట్రబుల్
కడుపునొప్పి
అజీర్ణవ్యాధులకు
కార్మిజాన్® బిళ్లలు
అన్నిమందులషాపులలోదొరకును
సుదర్శన్‌ఫార్మసీ సీతన్నపేట విజయవాడ-2

నెలకు రు. 1500 సంపాదించండి
ఫోటోగ్రఫీ టీచరు రు. 15, ఎలెక్ట్రికల్ గైడు రు. 15, ప్లైరింగు & కట్టింగు రు. 15, డ్రాయింగు & పెయింటింగు రు. 15, రేడియో గైడు రు. 30, 300 కుటీర పరిశ్రమల గైడు రు. 35, వివాహపు జీవితము 100 బొమ్మలతో రు. 15, రతి శాస్త్రం 188 బొమ్మలతో రు. 20, సచిత్ర కొక్కో శాస్త్రము రు. 20 పోస్టేజి అదనం.
International Book Agencies,
(As) Choudhary Khel, P O. DEBAI
(Dt. Bulandshahr) [U.P.]

ఆంధ్రపత్రిక
దిన పత్రికలో
* మన సినిమాలు
* వింత యదార్థం
శీర్షికలు
చూస్తున్నారా ?

అంతర్యం

కాల గమనంలో అటు పొట్టకు అలిసి పోయిన ఆ ముసలి జీవులు ఈ పరిస్థితికి తట్టుకో లేక.... ఎవరితో డూ లేకుండానే..... ఎవరి చేత చేయించుకో కుండానే శాశ్వతంగా సెలవు తీసుకున్నారు!

కబుర్లు విన్న వెంటనే రెక్కలు గట్టుకొని వచ్చాడు సుపుత్రుడు. బ్రతికి ఉన్నపుడు బాగోగులు చూడకపోయినా చచ్చి నపుడు మాత్రం వెనుకాముందు చూడకుండా డబ్బుని మంచినీళ్ళ ప్రాయంగా చల్లి ఆర్భాటంగా కర్మ కాండలు నిర్వహించాడు!

"అబ్బ! ఎంత గొప్పగా జరిపించాడండి కార్యాలు?" అని యిరుగు పొరుగు అంటూంటే రుణం తీరిపోయినట్లు మురిసి పోయాడు.

'అయ్యో! మమ్మల్ని అన్యాయం చేశారే!! మా బాకీ బాకీగా మిగిలి పోవాల్సిందేనా? దీన్ని గురించి యింకెవరాలో చిస్తారు? అని అస్తమానం రుసరుస లాడు తూనే ఉంది రజని.

వాహిని మాత్రం చిన్న పోయినట్లు కూర్చుంది. పల్లెత్తు మాట పలకడం లేదు. పలకరిస్తే కళ్ళ నీళ్ళు పెట్టుకొంటుంది. లేకుంటే తన లోకంలో తానుంటుంది.

ఆమె పరిస్థితిని గమనించిన అన్న గారి గుండె చెరువయింది!

"అమ్మా వాహినీ! జరిగిందేదో జరిగిపోయింది. ఈ యిల్లు నువ్వే తీసుకో! అలా చేస్తే అమ్మా నాన్నల కోర్కె తీర్చిన వాళ్ళవుతాం. నీ కంత ఆసరా కలిగించి నోళ్ళవుతాం. ఎంతయినా తోబుట్టువు కదా?" అని అన్నాడు . సతీమణి మూతి విరుపులు లెక్క చేయకుండా!

కానీ రజనిమాత్రం 'ససేమిరా వీల్లేదు అంది. నాబాకీ తీర్చితే కానీ వీల్లేదు. లేదా ఇల్లు అమ్మేసి తీర్చండి!" అని పట్టు బట్టింది.

అన్న వాదించాడు. బంధువర్గం జోక్యం చేసుకొనింది. సంవత్సరీకాలు అయిన తర్వాత యిల్లు అమ్మి రజని బాకీ తీర్చేటట్లు , అంత వరకు వాహిని ఆయింట్లో ఉండేటట్లు, ఆ యింటిని జాగ్రత్తగా కాపాడేటట్లు ఒక ఒప్పందానికి వచ్చారు.

అప్పటి నుండి అక్కా చెల్లెళ్ళు ఉప్పు నిప్పు అయ్యారు.

అన్నకు చెల్లెళ్ళకు మాటా మంతీ ఏమీలేవు. రాకపోకలు లేవు. ఎవరి దారిన వాళ్ళున్నారు.

అంతవరకు తెలుసు!

కానీ ఆ ఉప్పు నిప్పే ఉప్పు పప్పులా కలిసి కనిపించేసరికి నా ఆశ్చర్యానికి అంతు లేదు.

"ఎలా కలిశారబ్బా? అక్క చీరలు నగలు చెల్లెల కిచ్చేటంత సామరస్యం ఎలా కుదిరింది? ఏం జరిగి ఉంటుంది?" అని హాయిగా కూర్చుని ఆలోచనల్ని తింటున్నాను.

అంతలో శ్రీవారు వచ్చారు!

నా ఆలోచనల్లో నేను తల మునకలవుతూనే లేచి కాఫీ కలిపి యిచ్చాను. ఎంతైనా లాయర్ కదా? నా పరధ్యానాన్ని పసికట్టారు.

"ఏం? అలా ఉన్నావ్?" అని అడిగారు కాఫీ తాగుతూ!

"ఫరవాలేదే! ఈ మతిమరుపు మనిషి క్కూడా మతి ఉందే?" అని అనుకొంటూనే నా సందేహాన్ని సవిస్తరంగా శ్రీవారికి విన్నవించాను.

ఆయన పకపక నవ్వారు!

"ఎందుకండీ అలా నవ్వు తున్నారు?

"మరేం చేయాలంటావ్?"

"కారణం తెలిస్తే చెప్పండి కానీ అకారణంగా మాత్రం నవ్వవద్దండి"

"అబ్బా! ముగ్గురు పిల్లల తల్లయినా మూతి విరుపులు మాత్రం మెరుపుల్లా ఉన్నాయే!"

"అయితే చిరునవ్వుల మెరుపుల కోసం యింకో చిన్నదాన్ని వెతుక్కోండి!' అంటూ విసురుగా కాఫీ కప్పు చేతి కందుకొన్నాను'

ఆయన తటాలున నా చేతిని పొదివి పట్టుకొన్నారు. 'అంత కోపమైతే ఎలాగమ్మా? మాట మాటకు నీలాగా జడ్జిగారు కూడా కోపగించు కుంటే ఈ పాటికి నేను చెట్టు కింద ప్లీడరయ్యే వాడిని తెలుసా?– పోనీలె కానీ' ఇంతకూ యువర్ ఆనర్ – మీరు అడిగింది?..... '

"ఆ కోర్టు పరిభాష కొంచెం కూడా ఎందుకండీ?"

"అయితే అమ్మడూ! నీ సందేహానికి కారణం నుడివెద వినుడు. కీర్తిశేషులు శ్రీ శ్రీ శ్రీ సూర్యం గారు ఇంతకుమునుపు ఏదో ఊళ్ళో పంతులు గిరి వెలిగిస్తున్నప్పుడు చాలా చవకగా అయిదెకరాల పొలాన్ని కొని పెట్టారట!– ఇప్పుడు దాని విలువ అంతకు నూరంతలు అమాంతంగా పెరిగి పోయిందట బైపాస్ రోడ్డు పుణ్యమా అని! ఆసంగతి యిప్పుడు బయట పడింది. అక్కా చెల్లెళ్ళిద్దరూ ఏకమయ్యారు అన్నపై యుద్ధం ప్రకటించడానికి. ఆ యుద్ధానికి సారథి ఎవరనుకున్నావ్?...... శ్రీ శ్రీ శ్రీ మీ శ్రీవారే!..... భార్యలతో కలిసి భర్తలు కూడా వచ్చి వకాలత్‌లో సంతకాలు పెట్టించినారు. ఇక అన్నగారు బోనులో నిలబడటం తప్పదు. అక్కా చెల్లెళ్ళ సంగమంతో అంతర్యాన్ని అవధరించి నారు కదా!" అన్నారు మావారు నవ్వుతూ!

ఆ అంతర్యం తెలిశాక ఆత్మీయతలు, అనురాగాలు, రక్తసంబంధ బాంధవ్యాల్లో అంతర్యం అంతా అర్థ రహితంగా తోచి నేను ఆలోచిస్తున్నాను. తన కొక కేసు దొరికించనో, తన ప్రాక్టీసు పెరిగించనో ఆయన మాత్రం చిరునవ్వులు చిందిస్తున్నారు!

బ్రదుకుల్లో అంతర్యం యిదే నేమో మరి !! □